బీరప్ప కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా

బీరప్ప పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

చేర్యాల, ఏప్రిల్ 14 : మండలంలోని గుర్జకుంటలో కొనసాగుతున్న బీరప్ప కామ రాతి దేవి కల్యాణోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే పల్లాకు ఘన స్వాగతం పలకడంతో పాటు స్వామి వారి ఆలయానికి తీసుకువెళ్లి దర్శనం చేయించారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రంగా తయారైందని, ఇప్పుడు రాష్ట్రంలో అలాంటి పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. స్టేషన్‌ఘన పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కుల సంఘం నాయకులు శెట్టి భిక్షపతి, నంగి గౌరవ మల్లయ్య, బీఆర్ ఎస్ మండల, గ్రామ నాయకులు ఎర్రోళ్ల యాదగిరి, నంగి యాదయ్య, బొప్పనపల్లి మల్లేశం, శెట్టి అయిలయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు బాలరాజు, ఉపాధ్యక్షుడు నంగి రామ కృష్ణయ్య, రాగిపల్లి రాజు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన హుస్నాబాద్ బార్ అసోసియేషన్ కార్యవర్గం

మంత్రి ప్రభాకర్‌గౌడ్‌కు బొకే అందజేస్తున్న బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 14: హుస్నాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమం, రవాణాశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిశారు. ఈ సదర్భంగా హుస్నాబాద్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని వారు మంత్రి విన్నవించారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సానుకూలంగా స్పందించారని బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు యాళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో బార్‌అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ఒగ్గోజు సదానందం, బార్‌అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నాగరాజు, న్యాయవాదులు సాయిని మల్లేశం, చిత్తారి హన్మయ్య, మిట్టపల్లి ఎల్లారెడ్డి, అబత్తిని బాలకిషన్, దీకొండ ప్రవీణ్, ఏసుదాస్, విజ్జగిరి అజయ్, ఆంజనేయులు ఉన్నారు.

అకాల వర్షం..తడిసిన ధాన్యం

వల్లంపట్ల కొనుగోలు కేంద్రం వద్ద వర్షానికి తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్14: మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని పలు గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసింది. కొన్ని చోట్ల రాళ్లు పడడంతో వరిపంట కొంత దెబ్బ తిన్నది. వల్లంపట్లలోని కొనుగోలు కేంద్రం వద్ద పోసిన ధాన్యం వర్షానికి తడిసింది. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు.

రక్తదాత శ్రీకాంత్‌కు సన్మానం

శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న మునిసపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 14: ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని దానం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది పైస శ్రీకాంత్‌ను మున్సిపల్క మిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ సోమవారం సన్మానించారు. పైస శ్రీకాంత్ ఇప్పటివరకు 60సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని కమిషనర్ కొనియాడారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, జూనియర్‌అసిస్టెంట్ జాలిగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి

గజ్వేల్‌లో పోస్టుకార్డులను చూపిస్తున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు

గజ్వేల్, ఏప్రిల్ 14: కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా టీపీటీఎఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా నివాళులర్పించారు. కగార్ ఆపరేషన్‌కు పోస్టు కార్డు ఉద్యమం ద్వారా వ్యతిరేకించారు. కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తికి పోస్టుకార్డులు రాయడంతో పాటు పోస్టు చేశారు. కార్యక్రమంలో ఎ.రామచంద్రం, రాజులు, ఎల్లయ్య, జ్యోత్స్న, జ్యోతి, జోన్ కన్వీనర్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, మహిళా కార్యదర్శి మంజుల, మండలాధ్యక్షుడు నాగరాజు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, మరో వ్యక్తికి గాయాలు

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 14 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో వ్యకి గాయాలైన సంఘటన మర్పడగ గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని దేశాయిపేటకు చెందిన నామాల అనిల్‌కుమార్(24) హైదరాబాద్ బోడుప్పల్‌లో హోటల్ పనిచేస్తున్నాడు.అదే గ్రామానికి చెందిన కారుడ్రైవర్‌గా పనిచేస్తున్న సాయిబాబాతో సోమవారం ఉదయం సిద్దిపేటలో ఉన్న స్నేహితులను కలిసేందుకు కారులో కొండపాక నుంచి సిరిసినగండ్ల మీదుగా సిద్దిపేటకు వస్తున్నారు. ఈక్రమంలో మర్పడగ శివారులో సాయిబాబా అజాగ్రత్తగా కారు నడపడంతో అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారు ముందు సీటులో కూర్చున్న అనిల్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందగా డ్రైవర్ సాయిబాబాకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి అంజవ్వ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టరేట్ సమీపంలో...

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన తణ్మయి, గీత, రోహిత్, రుద్రన్స్ మంచిర్యాలలో ఉన్న ఆలయానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళ్తున్నారు. కలెక్టరేట్ సమీపంలో వీళ్ల కారు నువెనుకాల నుంచి వస్తున్న మరో కారు ఢీ కొట్టడంతో వీరు ప్రయాణిస్తున్న కారు ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

గజ్వేల్, ఏప్రిల్ 14: టెన్త్, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపికలు అందజేశారు. నగదు బహుమతి అందుకున్న వారిలో విద్యార్థులు బూరుగుపల్లి రోషిణి, కె.అక్షర, కె.భానుతేజ, పి.లావణ్య ఉన్నారు. మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, ఎ.రామచంద్రం, పీజీ హెచ్ఎం కనకరాజు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఆటకూరి రాములు, కార్యదర్శి మస్కూరి కిష్టయ్య, మన్నె కృష్ణ, బొల్లారం ఎల్లయ్య, సత్యనారాయణ, బాల్‌నర్సయ్య పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

కోహెడ, ఏప్రిల్14: మండలంలోని మైసంపల్లిలో రేణుకా ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సోమవారం గౌడసంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. గౌడ సంఘం సభ్యులు, గ్రామపెద్దల సహాయ, సహకారాలతో రేణుకా ఎల్లమ్మ ఆలయ నిర్మాణం జరుగుతుందని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు. భూమిపూజ కార్యక్రమానికి గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు.

మైసంపల్లిలో రేణుకాఎల్లమ్మ ఆలయ భూమిపూజలో గౌడ సంఘంసభ్యులు,గ్రామస్తులు

బడుగుల కోసం అంబేద్కర్ కృషి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు



దుబ్బాకలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చిన్నకోడూరు, ఏప్రిల్ 14: బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితం అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మండలంలోని ఇబ్రహీంనగర్, పెద్దకోడూర్ గ్రామాల్లో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో మూడో ఆర్టికల్ చేర్చడం వల్ల పార్లమెంట్‌లో బిల్లు పాస్ కావడంతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. కేసీఆర్ సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టి గౌరవిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్‌ను అవమానించడం దారుణమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని కేసీఆర్ పెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామునీ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు కనకరాజు, సదానందం గౌడ్, నాయకులు వేడికాయల వెంకటేశం, పోచబోయిన శ్రీహరి యాదవ్, ములకల కుంటయ్య, కొండం రవీందర్ రెడ్డి, నెమలి సుభాష్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండెల్లి వేణు, శ్రవణ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

దుబ్బాక పట్టణంలో

దుబ్బాక, ఏప్రిల్ 14 : బాబాసాహేబ్ అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలో ఆంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కార్‌లోనే గిరిజనులకు సముచిత న్యాయం

కేసీఆర్ సర్కార్‌లోనే గిరిజనులకు సముచిత న్యాయం జరిగిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మడలం వెంకటగిరితండాలో జగదాంబ, సేవాలాల్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, గిరిజన నాయకులు కమల్ నాయక్‌రాంజీ, శ్రీహరి, బాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రామాళి, ఎల్లారెడ్డి, కిషన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

అంబేద్కర్ చలువతోనే తెలంగాణ ఏర్పాటు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 14: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యంగం చలువతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక అక్కన్నపేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పలువురు అధికారులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్క మిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్‌మాజీచైర్మన్ సుద్దాల చంద్రయ్య, జేఏసీ చైర్మన్‌బత్తుల చంద్రమౌళి, గాదపాక రవీందర్, లింగాల సాయన్న, ఎండీ అన్వర్, బొజ్జ హరీశ్, కన్నోజు రామకృష్ణ, తొందూరి ఎల్లయ్య, గడిపె మల్లేశ్, అయిలేని మల్లికార్జున్‌రెడ్డి, గడిపె కొమురయ్య, కొమ్ముల సంపత్, జెరిపోతుల జనార్దన్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌టౌన్: హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

సిద్దిపేటటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్టీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

బాబాసాహెబ్ అశయాలు కొనసాగిద్దాం

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 14 : బాబాసాహెబ్ అశయాలు కొనసాగిద్దామని ఏస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపునిచ్చారు.సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..నవసమాజ స్థాపన జరగాలంటే మహాత్మాజ్యోతిబాపూలే,బాబా జగ్జీవన్‌రామ్, డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజమ్మ, ఆర్డీవో సదానందం,గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, హమీద్ సలీం,సంఘాల నాయకులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

ధూళిమిట్టలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గజ్వేల్ మండలం గిరిపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

చేర్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీఎం మండల నాయకులు



కోహెడలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

బెజ్జంకిలో అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



దౌల్తాబాద్ మండలం దొమ్మాటలో మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గల్ మండలం మజీద్‌పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు

సిద్దిపేట కమాన్ : అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు, కౌన్సిలర్లు

వెంకట్రావుపేటలో డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరు: నర్సాయపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాయపోల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

భక్తులకు మరిన్ని వసతులు కల్పిస్తాం

ఐఏఎస్ అధికారికి స్వామి వారి జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ అధికారులు

మాట్లాడుతున్న మల్లన్న ఆలయ ఈవో అన్నపూర్ణ

కొమురవెల్లి మల్లన్న ఆలయ ఈవో అన్నపూర్ణ

చేర్యాల, ఏప్రిల్ 14 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి భక్తుల కోసం మరిన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆలయ ఈవో ఎస్.అన్నపూర్ణ తెలిపారు. సోమవారం మల్లన్న ఆలయ ఈవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కరీంనగర్, హైదరాబాద్ రాజీవ్‌రహదారిలోని మొదటి స్వాగత తోరణం వద్ద భక్తుల వసతి కోసం డార్మెటరీహాల్, సులభ్‌కాంప్లెక్స్ నిర్మించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. స్వామి వారి జాతర ప్రారంభం నాటికి రూ.12కోట్లతో నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకువస్తామన్నారు. ఎస్డీఎఫ్, దేవాలయ నిధులతో చేపట్టిన 50గదుల కాటేజీల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయిస్తామన్నారు.కమిషనర్ అనుమతి పొందిన అనంతరం స్వామి వారి కల్యాణోత్సం వరకు అమ్మవార్లకు స్వర్ణకిరీటాలు తయారు చేయిస్తామన్నారు. భక్తుల సౌకర్యం కోసం ఐదు అంతస్తులతో 100 కాటేజీల నిర్మాణానికి త్వరలో భూమి పూజ చేస్తామని, దాతల సహకారం, దేవాలయ నిధులతో గ్రౌండ్ ఫ్లోర్, మిగతా అంతస్తుల్లో కాటేజీల నిర్మాణం చేపడుతామన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఐఏఎస్

కొమురవెల్లి మల్లికార్జునస్వామిని ఐఏఎస్ అధికారి కాత్యాయినిదేవి సోమవారం కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఐఏఎస్ అధికారికి స్వామి వారి ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. ఏఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీరాములు, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయం

గజ్వేల్ బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ యదవరెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 14: కొన్నేండ్లుగా గజ్వేల్‌లో సత్యసాయి సేవాసమితి చేపడుతున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. డిపో మేనేజర్ పవన్, సత్యసాయి సేవాసమితి రాష్ట్ర సభ్యులు వెంకటనర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, సభ్యులు వెంకటేశం, చంద్రారెడ్డి, నర్సింగరావు, గిరిధర్, శ్రీహరి, రాజయ్య, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, ఏప్రిల్ 14 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగురాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్సింహులుగౌడ్, కిష్టయ్య, గురువయ్యగౌడ్, మహేశ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్, తిరుపతిరెడ్డి, రమేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రాయపోల్, ఏప్రిల్ 14 : స్నేహితుడి కుటుంబానికి చేయూతనందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వారం రోజుల క్రితం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న కొమ్మయాపల్లి రామస్వామి కుటుంబానికి 2002-2003 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం మండలంలోని రామారంలో రూ.19వేలు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంజరి హన్మంత్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్‌గౌడ్,ఎలుక స్వామి,బీఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు మన్నె సురేశ్,బాల పోసి యాదగిరి,వంజరి సతీశ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

తుక్కాపూర్‌లో వివాహిత అదృశ్యం

నక్క అశ్విని (ఫైల్)

తొగుట, ఏప్రిల్ 14: వివాహిత అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం తొగుట ఎస్సై రవికాంతారావు వివరాలు వెల్లడించారు. చేర్యాల మండలం తాంఒడూర్ గ్రామానికి చెందిన నక్క అశ్విని(24)కి తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన నక్క నరసింహులుతో ఏడేండ్ల క్రితం వివాహం జరిగింది. వ్యవసాయంతో పాటు బీడీలు చేసుకుంటూ కొద్దికాలంగా భార్యాభర్తలు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 10గంటల సమయంలో నరసింహులు కూలీపని మీద బయటకు వెళ్లిన క్రమంలో అశ్విని ఇంటిలోనే ఉంది. నరసింహులు సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సరికి అశ్విని కనిపించలేదు. బంధువుల వద్ద వెతికినా అశ్విని సమాచారం లభించలేదు. కాన్గల్ గ్రామానికి చెందిన ముడికి రాజలింగం(26)పై అనుమానం వ్యక్తం చేస్తూ సోమవారం నరసింహులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.